# పత్రికా ప్రకటన

**తేది:13.09.2021**

సైబర్ పీస్ ఫౌండేషన్, నేషనల్ కమీషన్ ఫర్ ఉమెన్, ఏపి స్టేట్ కమీషన్ ఫర్ ఉమెన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ద్రావిడ విశ్వవిద్యాలయం మరియు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాలకు **"సమాచార గోప్యత – సామాజిక మాధ్యమ భద్రత"** అన్న అంశంపై వెబినార్‌ను చేపట్టగా సోమవారం వర్శిటీ శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియం సెమినార్ హాలులో ద్రవిడ వర్శిటీ మహిళా సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ వెబినార్‌లో పద్మావతి మహిళా వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య జమున, ద్రావిడ విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, ఏపి మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ శ్రీమతి వాసిరెడ్డి పద్మ, ఏపి మహిళా కమీషన్ డైరెక్టర్ శ్రీమతి రావూరి సుయజ్, ఏపి మహిళా కమీషన్ సభ్యురాలు శ్రీమతి లక్ష్మిలు, సైబర్ పీస్ ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీ ఐ.నరసింహారావులు పాల్గొని ప్రసంగించారు.

ద్రావిడ విశ్వవిద్యాలయ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... 1990 నుండి మనకు సమాచార సామాజిక మాధ్యమాలను ఉపయోగించడం మొదలైందని, వీటిలో స్త్రీలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు కళాశాలల్లో ప్రతి పది మందికి ఒక 'మెంటర్' లాగా జాగ్రత్తలు, సూచనలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. జీవితంలో ఎలాంటి సమస్యలతో కుమిలిపోతున్నారు? వీరికి ఎలాంటి కౌన్సిలింగ్ ఇవ్వాలి? వీరు ఎలాంటి ఆలోచనా విధానంతో ముందుకు సాగాలి.. స్త్రీ, పురుషులనేది ప్రకృతి ధర్మం అని, లింగ భేదాన్ని సామాజిక వివక్షగా మార్చకూడదని అన్నారు. స్త్రీలల్లో కూడా మహా మేధావులు, శక్తిమంతులు ఉన్నారని, మహా నైపుణ్యం కలిగిన వారు ఉన్నారని అన్నారు.

ఈ వెబినార్‌లో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న సైబర్ పీస్ ఫౌండేషన్ నుండి **జానీస్ వర్గీస్** గారు మాట్లాడుతూ... సామాజిక మాధ్యమాల వలన విద్యార్థినులు, మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను వివరించారు. ముఖ్యంగా ఫేస్‌బుక్‌లో విద్యార్థినులు మరియు మహిళల మార్ఫింగ్ ఫోటోలు, లైంగికపరమైన విషయాలు దొంగిలించి హ్యాకర్లు సృష్టించే వివిధ రకాల బెదిరింపులు, వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై కూలంకుషంగా వివరించారు. వివిధ రకాల పోర్న్ వెబ్‌సైట్లలో మహిళలకు సంబంధించిన విషయాలను అప్‌లోడ్ చేసినప్పుడు వాటిని ఎలా తొలగించాలో కూడా వివరించారు.

ఈ వెబినార్‌లో ద్రావిడ విశ్వవిద్యాలయ ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.వి.మెర్సీజ్యోతి, అడిషనల్ కోఆర్డినేటర్ డా.డి.మాబుని, వర్శిటీ బోధనా బోధనేతర మహిళా సిబ్బంది, విద్యర్థినులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**








DRAVIDIAN UNIVERSITY